క్లుప్తంగా

లాభసాటిగా చిరుధాన్యాల సాగు



మాట్లాడుతున్న ఏడీఏ శైలజ

కూడేరు: చిరు ధాన్యాల పంటల సాగు లాభసాటిగా ఉంటుందని అనంతపురం రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ శైలజ సూచించారు. శుక్రవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో మండల అగ్రి అడ్వైజరీ చైర్‌పర్సన్ నిర్మలమ్మ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఏడీఏ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. చిరుధాన్యాల పంటల సాగుకు పెట్టుబడి తక్కువ ఉంటుందన్నారు. వేరుశనగ పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ఆసక్తి చూపాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంటాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ విజయ కుమార్, ఏఈఓ శైలజ, రైతుభరోసా కేంద్రాల చైర్మన్లు , సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాకంబరీ దేవిగా అమ్మవారు



కళ్యాణదుర్గంలో..



రాయదుర్గంలో

కళ్యాణదుర్గం/రాయదుర్గంటౌన్: కళ్యాణదుర్గంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆషాడ మాస పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేకువ జామునే ప్రత్యేకంగా అలంకరించారు. శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు హాజరై మొక్కులే తీర్చుకున్నారు. అలాగే రాయదుర్గం పట్టణంలోని కోటలో వెలసిన వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత భక్తులకు శాకాంబరి దేవిగా దర్శనమిచ్చింది.

రూ.75 లక్షలతో తారు రోడ్డు



తారు రోడ్డు ఏర్పాటుకు కంకర చేసిన దృశ్యం

కూడేరు: మండలంలోని అరవకూరు గ్రామానికి అనంతపురం-బళ్లారి ప్రధాన రహదారి నుంచి రూ.75 లక్షలతో తారు రోడ్డు వేస్తున్నట్లు పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు . సర్పంచ్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ దేవ తెలిపారు. శుక్రవారం తారు రోడ్డు ఏర్పాటుకు రోడ్డు పొడవునా కంకర ఏర్పాటు చేశారు. రోడ్డు నిర్మాణానికి ఉపాధి పథకం కింద నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఈ రోడ్డు గుంతలు పడి వాహనదారులు ఇబ్బంది పడేవారన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే వాహనదారులకు ఇబ్బందులు తొలగుతాయన్నారు.

'పవన్ క్షమాపణ చెప్పాలి'

కుందుర్పి: పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బెస్తరపల్లిలో వలంటీర్లు రెండు రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టారు. వవన్ క్షమాపణ చెప్పాలంటూ వారు డిమాండ్ చేశారు. అనంతరం పవన్ దృష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్యేగా గెలువలేని పవన్ నిస్వార్థంగా పనిచేస్తున్న వలంటీర్లపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో వలంటీర్లతో పాటు సర్పంచ్ మమత, ఎంపీటీసీ కవిత, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

తాగునీరు సక్రమంగా అందిస్తాం



మోటార్‌ను పరిశీలిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు

కళ్యాణదుర్గం: ఎస్సీ బాలుర వసతి గృహాలకు సక్రమంగా తాగునీరు అందిస్తామని ఏఎస్‌డబ్ల్యూఓ దామోదర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం బాలుర వసతి గృహం నుంచి విద్యార్థులు బయటి ప్రాంతంలో నీటిని తెచ్చుకోవడాన్ని కొందరు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన అధికారులు అప్రమత్తమై వెంటనే తాగునీటి వసతి కల్పించారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో బోరుకు మోటారు బిగించి కొత్తగా మూడు సింటెక్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో 164 మంది, నం.1 బాలికల వసతి గృహంలో 138, నం.2 బాలికల వసతి గృహంలో 143 మంది ఉన్నారని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వార్డెన్లు సురాంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



గుమ్మఘట్ట: గొల్లపల్లిలో మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



బెళుగుప్ప: హనిమరెడ్డిపల్లిలో ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న

గుమ్మఘట్ట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని గొల్లపల్లిలో సర్పంచ్ గౌని అనంతమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వివక్షతకు తావులేకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించాలన్నదే సీఎం జగన్ ఆశయమన్నారు. అవినీతికి తావులేకుండా పథకాలను అత్యంత పారదర్శకంగా అందిస్తుంటే టీడీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు.గ 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు సాధ్యం కాని హామీలను ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించింది నిజం కాదా ? అన్నారు. డ్వాక్రా మహిళల రుణమాఫీ, రైతుల రుణమాఫీ, బంగారు రుణాల మాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు అన్నివర్గాల ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబును తరిమి కొట్టినా ఆయనలో మార్పు రాలేదని ధ్వజమెత్తారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నేరవేర్చారన్నారు. విద్య, వైద్యానికి సీఎం వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. టీడీపీ హయాంలో దోపిడీకి ప్రాధాన్యత రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. జనసేన నేత పవన్‌కళ్యాణ్ ప్రజా సంక్షేమంపై మాట్లాడకుండా జగన్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. అలాగే చెక్‌పోస్ట్ నుంచి గలగల గ్రామం వరకూ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.13 కోట్ల నిధులు మంజూరయాయ్యన్నారు. అనంతరం 530 మంది లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహమూర్తి, డీటీ రఘు, ఎంపీటీసీ సభ్యురాలు నాగలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా గ్రీవెన్‌సెల్ అధ్యక్షుడు గౌని లక్ష్మీకాంతారెడ్డి, అగ్రిబోర్డు అడ్వైజరీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వైస్ సర్పంచ్ పాలక్క, పీఏసీఎస్ అధ్యక్షుడు గజ్జిని రామప్ప, మాజీ సర్పంచ్ విజయేంద్ర, మాజీ ఎంపీటీసీ నల్లక్కి తిప్పేరుద్ర, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు జరుకుల గురవయ్య, వార్డు మెంబర్లు బోరయ్య, నాగేష్, తిమ్మారెడ్డి, బంగారు ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: లబ్ధిదారుల గడపల వద్దకే సంక్షేమ ఫలాలను అందిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదర్శపాలన సాగుస్తున్నారని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న అన్నారు. శుక్రవారం మండలంలోని నరసాపురంలో సర్పంచ్ నాగమణి, హనిమరెడ్డిపల్లిలో సర్పంచ్ మారుతమ్మ అధ్యక్షత వహించగా తహసీల్దార్ ఓబుళేసు, ఎంపీడీఓ రామచంద్ర ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు మమత, ఎంపీటీసీలు సురేష్, అంజినమ్మ, డీటీ హుస్సేన్ పీరా, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, మండల నాయకులు త్రిలోక్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్రీరాములు, జగదీష్, స్థానిక నాయకులు ఎర్రిస్వామి, గోపాల్, నాగిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రాణాలకు తెగించి సేవలు



కరోనా సోకిన వ్యక్తికి మెడికల్ కిట్లు అందజేస్తున్న వలంటీర్ మధు

రాయదుర్గం: పట్టణంలోని 5వ సచివాలయం 7వ వార్డుకు చెందిన వలంటీర్ చాకలి మధు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించాడు. పట్టణానికి చెందిన నాగలి మురళీకృష్ణ అనే యువకుడు 2020లో కోవిడ్ బారిన పడ్డాడు. దగ్గరకు వచ్చేందుకు మిత్రులు, అయిన వారు కూడా సాహసించలేక పోయారు. ఈ పరిస్థితుల్లో వలంటీర్ మధు ప్రాణాలు సైతం పణంగా పెట్టి కోవిడ్ బాధితుడి ఇంటి వద్దకెళ్లి మెడికల్ కిట్ అందజేశారు. వైద్యుల సూచనల మేరకు హోమ్ ఐసోలేషన్‌లో ఉంచారు. నిత్యం చికిత్సలు అందించేలా చర్యలు చేపట్టారు . అలాగే వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి మాస్కులు, శానిటేషన్లు అందించారు. వృద్ధులు, వికలాంగులకు పింఛన్ సక్రమంగా అందించేలా కృషి చేశారు.

వలంటీర్లకు వందనం

వలంటీర్ సేవలు మరువలేనివి



కోవిడ్ సమయాన వలంటీర్ మధు ప్రాణాలకు తెగించి అందించిన సేవలు మరువలేనివి. ఊపిరి ఉన్నంత వరకూ గుర్తుపెట్టుకుంటాం. అంటువ్యాధిగా భావించి బంధువులు సైతం దగ్గరకు రాలేదు. నిత్యం తనను పలకరించేందుకు వలంటీర్ వస్తాడనే ఆత్మస్థైర్యమే ప్రాణాపాయం నుంచి గట్టెక్కించింది. ఇంతటి సేవా మూర్తులను కించపరిచి మాట్లడటం సరైంది కాదు.

– నాగలి మురళీకృష్ణ, 7వ వార్డు, రాయదుర్గం

తల్లి పాలు బిడ్డకు ఎంతో మేలు



తల్లి పాల ప్రాముఖ్యతపై వివరిస్తున్న వైద్యులు

కళ్యాణదుర్గం: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో మేలని డాక్టర్ హేమలత సూచించారు. స్థానిక సీహెచ్‌సీలో శుక్రవారం తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు ఆహార నియమాలు పాటించాలన్నారు. ముఖ్యంగా రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు తప్పక ఇవ్వాలన్నారు. అనంతరం తల్లిపాల వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్లు భారతి, రూప, శ్వేత, హెడ్ నర్సు సుగణ, స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్‌ఎం కాంతమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ప్రభుత్వ అండ



రూ.5లక్షల చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

కూడేరు: మండలంలోని కమ్మూరుకు చెందిన రైతు నారాయణ స్వామి (బెలుగూరి రాముడు కుమారుడు) ఇటీవల ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందాడు. బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందింది. శుక్రవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి అనంతపురంలోని తన స్వగృహంలో మృతుడి భార్య యశోదమ్మకు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. దీంతో ఆమె ఆయనకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు చిన్న రంగారెడ్డి, రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు దేవ, వైఎస్సార్ సీపీ నేతలు రామసుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, గణేష్, వన్నూరుస్వామి , సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌక బియ్యం పట్టివేత

బెళుగుప్ప: మండల కేంద్రం మీదుగా బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 12 క్వింటాళ్ల చౌకధాన్యపు బియ్యాన్ని శుక్రవారం ఎస్‌ఐ రామకృష్ణయ్య స్వాధీనం చేసుకున్నారు. చౌకధాన్యపు దుకాణాల్లోని బియ్యాన్ని కొందరు వ్యక్తులు మండలం మీదుగా కళ్యాణదుర్గానికి తరలిస్తుండగా.. గుర్తించి స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా బియ్యం తరలిస్తున్న శేఖర్‌తో పాటు మరి మరో ముగ్గురిపై కేసు నమోదు చేసామని ఎస్‌ఐ తెలిపారు.

17న చౌడేశ్వరీదేవి జయంతి మహోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని నేసేపేటలో చౌడేశ్వరీదేవి జయంతి ఉత్సవాలను ఈనెల 17న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్త గట్టు శ్రీరాములు, అధ్యక్షుడు కృష్ణమూర్తి తెలిపారు. కాగా ఆరోజు పది, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన తొగటవీర క్షత్రియ విద్యార్థులకు అమ్మవారి జయంతి రోజున ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు తొగటవీర క్షత్రియ విద్యా సంక్షేమ సంఘం అధ్యక్షుడు మద్దిలేటి ప్రభాకర తెలిపారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

ఉరవకొండ: ప్రతిష్టాత్మకమైన ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి ఉరవకొండ పట్టణంలోని కరిబసవ స్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు వీరన్న, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు యాసిన్‌తాజ్, సొహెల్‌ను సత్కరించి అభినందించారు.

దిగుబడి ఆధారిత బీమా వర్తింపజేయాలి

వజ్రకరూరు: వేరుశనగ పంటకు దిగుబడి ఆధారిత బీమా వర్తింపజేయాలని సర్పంచులు, ఎంపీటీసీలు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతుభరోసా కేంద్రంలో మండలస్థాయి అగ్రి అడ్వైజరీ బోర్డు సమావేశం ఏర్పాటు చేశారు. ఏఓ మధుకర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గుచూపేలా ప్రోత్సహించాలని కోరారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించి రైతులు వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మోనాలిసా, భూమా కమలమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి భాయి. సురేం ద్ర, ఎంపీటీసీలు పాపన్న, ఈశ్వరమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్, కిసాన్ సెల్ నాయకుడు ప్యాపిలి కిష్టప్ప, హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య, ఏఈఓ జానమ్మ, రైతులు పాల్గొన్నారు.

శాశ్వత భూహక్కు పథకంతో ప్రయోజనం

వజ్రకరూరు: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న వైఎస్సార్, జగనన్న శాశ్వత భూహక్కు – భూరక్షపథకంతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పథకంపై అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ అధికారులకు రైతులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌అనిల్ కుమార్, ఎంపీడీఓ విజయలలిత, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కేశవరెడ్డి, వీఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా జగనన్న పాలన

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



కణేకల్లు: రచ్చుమర్రిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ: నింబగల్లులో సంక్షేమ బుక్‌లెట్ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

కణేకల్లు: ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన సాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైస్ సర్పంచు హనుమంతు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశులు, సుంకన్నతో కలిసి విప్ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఏకైక సీఎంగా జగనన్న చరిత్ర సృష్టించారన్నారు. పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నను సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు కోసమే రోడ్డెక్కిన పవన్‌కళ్యాణ్‌కు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. చంద్రబాబును ఆయన దత్తపుత్రుడిని ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేనల పార్టీలకు బంగాళాఖాతంలో కలిపేయడం తథ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, కణేకల్లు పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మండల అగ్రిబోర్డు చైర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, కళేకుర్తి సర్పంచు భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మారెన్న, గోపులాపురం సర్పంచు ప్రకాష్‌చౌదరి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబాపురం భాస్కర్‌రెడ్డి, కెనిగుంట రామిరెడ్డి, రచ్చుమర్రి ఎర్రిస్వామి, రమేష్, సుధాకర్, ఎస్.పెద్దన్న, గోపాల్, గంగలాపురం ముత్తు, మర్రేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నింబగల్లులో అభివృద్ధి పెద్ద పీట

ఉరవకొండ: నింబగల్లు గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తు నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. నింబగల్లు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. గ్రామస్తులు, పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ముందుగా ఆయన గ్రామంలోని భగళముఖి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నింబగల్లు గ్రామంలో మండల గ్రాంట్ రూ.8లక్షలతో రోడ్లు, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.10 లక్షలతో డ్రైనేజీలు, జల జీవన్ మిషన్ ద్వారా రూ.40 లక్షలతో ప్రతి ఇంటికీ కొళాయి పథకాన్ని ప్రారంభించామన్నారు. అలాగే గడప గడపకూ కార్యక్రమం కింద రూ.10 లక్షలతో రోడ్లు, ఇతర అత్యవసర పనులు చేపట్టామన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున పక్కా ఇంటి నిర్మాణాలు చేపట్టామన్నారు. నియోజకవర్గానికి గత నాలుగేళ్లలో రూ.150 కోట్ల ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఎంపీటీసీ ఈశ్వర్, ఉరవకొండ పీఏసీఎస్ డైరెక్టర్ చిదంబరనాయుడు, కె.ఓబుళప్ప, జె.రమేష్, బి.ఓబుళప్ప, హనుమప్ప, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, పార్టీ రాష్ట్ర నాయకులు తేజోనాథ్, అశోక్, వడ్డే ఆంజినేయులు, ముండాసు ఓబుళేసు, రేణుమాకుపల్లి నాయకులు లింగన్న, మాజీ సర్పంచ్ వీరభద్రప్ప, జగదీష్, పెద్దమల్లప్ప పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి పనిచేయండి

విడపనకల్లు: సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అందించాలని ఎంపీపీ కరణం పుష్పావతి సూచించారు. శుక్రవారం చీకలగురికి, ఉండబండ గ్రామాల్లోని సచివాలయాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ రోజు సమస్యలు ఆ రోజు పూర్తి చేసేలా పని చేయాలని సిబ్బందికి సూచించారు. అంతకుముందు చీకలగురికి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం భీంరెడ్డి, ఎంపీటీసీ కొత్తపల్లి సురేఖ, శ్రీనివాసులు, మర్రిస్వామి, మహానంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'జగనన్న సురక్ష'

రాయదుర్గంటౌన్: పట్టణంలోని బళ్లారి రోడ్డు రుక్కు వద్ద 16,17 సచివాలయాలకు, 1,18 సచివాలయాలకు పార్వతీనగర్ లోని సచివాలయాల వద్ద శనివారం జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 9.30 గంటలకు జరిగే శిబిరాలను ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యులు ప్రారంభిస్తారన్నారు. శిబిరాల్లో దాదాపు 830 వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు , రంగచేడు గ్రామాల్లో శనివారం జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరవుతారన్నారు.

శెట్టూరు: మండలంలోని యాటకల్లులో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మైథిలి శుక్రవారం తెలిపారు. కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని సంతేకొండాపురంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దాసానాయక్ శుక్రవారం తెలిపారు. పంచాయతీలోని ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సంక్షిప్త సమాచారం

నేడు మంత్రి సమీక్ష సమావేశం

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని 11, 12, 13, 14 వార్డుల పరిధిలోని పార్టీ శ్రేణులకు ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు 15, 16, 17, 18 వార్డుల పరిధిలోని వారికి మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, డీలర్లు, ఆర్పీలు తప్పక హాజరు కావాలన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాయదుర్గం రూరల్: మండలంలోని చదం గొల్లలదొడ్డి (సీజీ దొడ్డి) గ్రామంలో శనివారం ఉదయం 6.30 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ విద్యావతి , ఎంపీడీఓ కొండయ్య ఓ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరు కావాలని వారు కోరారు.

నేడు మండల సమావేశం

రాయదుర్గం రూరల్: స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శనివారం ఉదయం 11 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం తెలిపారు. ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన జరిగే సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

కూడేరులో 17న..

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 17న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా శుక్రవారం తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు హాజరుకావాలన్నారు.

17న గుండె వైద్య శిబిరం

ఉరవకొండ: ఉరగాద్రి చౌడేశ్వరీ అమ్మవారి జయంతి ఈనెల 17న జరగనున్న సందర్భంగా ఆలయ చైర్మన్ కొత్త శ్రీనివాసులు ఆధ్వర్యంలో అనంతపురం కిమ్స్ సవేరా ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నారు.అలాగే ఉరవకొండలోని కెనరా బ్యాంకు ఎదురుగా ఉన్న సమైరా పాలి క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

20న 'విద్యాదానం మహాదానం'

రాయదుర్గంటౌన్: విద్యాదానం-మహాదానం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20న పది, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన పద్మశాలీయ విద్యార్థులకు బహుమతుల ప్రదానం, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పద్మశాలీయ బహుత్తమ సంక్షేమ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అరవ శివప్ప, చుంచుల నాగప్ప శుక్రవారం తెలిపారు. పట్టణంలోని భక్త మార్కండేయస్వామి ఆలయంలో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన పద్మశాలీయ విద్యార్థులు మార్కుల జాబితా ను 19వ తేదీలోగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు అందజేయాలన్నారు.

వీరభద్రస్వామి ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: మండలంలోని ఉండబండ వీరభద్రస్వామి ఆలయంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు, అధికారులు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. అంతకుముందు దేవాలయంలో జరిగిన వైఎస్సార్‌సీపీ నాయకులు షన్ముఖగౌడు కుమారుడు రవికుమార్ పెళ్లి వేడుకలకు హాజరై వధూవరులను ఆశ్వీరదించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, ఎంపీపీ కరణం పుష్పావతి, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బసవరాజు, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, ఎంపీటీసీ ఓబుళేసు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే లాభాలు

కుందుర్పి: ప్రకృతి వ్యవసాయం ద్వారానే రైతులు ఆశించిన దిగుబడులు సాధించేందుకు ఆస్కారముందని వ్యవసాయ అధికారి మహేష్ సూచించారు. శుక్రవారం మండలంలోని కుందుర్పి, తమ్మయ్యదొడ్డి తదితర గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పురుగు మందులు, రసాయన ఎరువులు వాడకం వల్ల భూములు సారవంతం కోల్పోయి దిడుబగులు పూర్తిగా తగ్గుతాయన్నారు. మండలంలోని కుందుర్పి, మలయనూరు, మహంతపురం తదితర గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పంటలు సాగుచేసి అధిక దిగుబడులు సాధిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

కుందుర్పి: మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను శనివారం సెబ్ అధికారులు సమక్షంలో వేలం నిర్వహించనున్నట్లు ఎస్‌ఐ కృష్ణమూర్తి శుక్రవారం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా రూ.3వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు.

వీఆర్‌ఓలకు సన్మానం

బ్రహ్మసముద్రం: మండలంలోని బొమ్మగానిపల్లి వీఆర్‌ఓ రమేష్, సంతే కొండాపురం వీఆర్‌ఓ రంగనాథ్ ఇటీవలే బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాలకిషన్ , డీటీ శ్రీనాథరెడ్డి, సిబ్బందితో కలిసి వారిని సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఆర్‌ఐ నాగిరెడ్డి, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సామూహిక వివాహాలకు నమోదు చేసుకోండి : మంత్రి

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో పైలా సేవా ఫౌండేషన్ సహకారంతో ఈనెల 19న నిర్వహించే ఉచిత వివాహాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల ఆశీస్సులతో జరిగే వివాహాలకు ఆసక్తి ఉన్న వధూవరులు పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పెన్నోబిలంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సామూహిక వివాహాలు జరుగుతాయని మంత్రి తెలిపారు. 9490624624, 7569981330, 9553871476 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.